## *పండుగ సీజన్ రాబోతున్న వేళ, అంతర్జాతీయంగా మొట్టమొదటిసారి భారతదేశంలో తమ స్మార్ట్ హోమ్ గృహోపకరణాలను ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఆవిష్కరించబోతున్నట్లు వెల్లడించిన మోటరోలా*

- మోటరోలా కోసం అంతర్జాతీయంగా తొలిసారిగా, స్మార్ట్‌హోమ్ గృహోపకరణాల విభాగంలో ట్రూలీ స్మార్ట్ వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు కూడా భాగంగా ఉన్నాయి
- ఈ భాగస్వామ్యం ద్వారా  అత్యాధునిక సాంకేతికతతో స్మార్ట్ టీవీలలో నూతన వేరియంట్స్ విస్తరణను చూసింది మరియు హోమ్ ఆడియో శ్రేణి కూడా ఇటీవల ఆవిష్కరించారు

బెంగళూరు, సెప్టెంబర్17,2020 ః స్మార్ట్ టీవీలు మరియు హోమ్ ఆడియో శ్రేణిలో విజయవంతంగా ప్రవేశించిన తరువాత, మోటరోలా తమ భాగస్వామ్యాన్ని భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఈ –మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్‌కార్ట్‌తో మరింత బలోపేతం చేసుకుంటూ భారతదేశంలో స్మార్ట్ హోమ్ గృహోపకరణాల విభాగంలో ప్రవేశించింది.  ఈ నూతన ఆఫరింగ్స్‌లో వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు మరియు ఎయిర్ కండీషనర్లు ఉన్నాయి. భారతీయ వినియోగదారులకు అసలైన స్మార్ట్, అసలైన విప్లవాత్మక శ్రేణి ఉత్పత్తులను మోటరోలా యొక్క ప్రీమియం బ్రాండ్ ప్రతిపాదనలతో పాటుగా వినియోగదారుల ప్రవర్తనపై ఫ్లిప్‌కార్ట్ యొక్క అవగాహనతో తీర్చిదిద్దారు.

గత సంవత్సర కాలంగా, ఫ్లిప్‌కార్ట్ మరియు మోటరోలాలు సన్నిహితంగా పనిచేయడంతో పాటుగా మార్కెట్‌లో కన్స్యూమర్ డ్యూరబల్ ఉత్పత్తులకు సంబంధించి బ్రాండ్ యొక్క పోర్ట్‌ఫోలియోను నిర్మించాయి. ఇది వేగవంతమైన సాంకేతిక స్వీకరణను సాక్షిగా నిలిచింది. కన్స్యూమర్ ఫీడ్‌బ్యాక్ మరియు అంతర్దృష్టులను వినియోగించడంలో బలీయమైన రికార్డ్ కలిగిన ఫ్లిప్‌కార్ట్, భారతదేశ వ్యాప్తంగా వృద్ధి చెందుతున్న వినియోగదారుల కోసం అత్యంత అనుకూలమైన మరియు అత్యున్నత శ్రేణి ఉత్పత్తి అనుభవాలను తీసుకురావడం ద్వారా సుప్రసిద్ధమైనది. ఈ రెండు కంపెనీలు నడుమ వ్యూహాత్మక భాగస్వామ్యం సృజనాత్మకత మరియు ప్రీమియం ఆఫరింగ్స్‌ను తమ వినియోగదారుల  సౌకర్యం కోసం రూపకల్పన చేయడం ద్వారా తీసుకురావాలనే మోటరోలా యొక్క లక్షణాలను ప్రతిధ్వనిస్తుంది.

ఈ ప్రకటన గురించి శ్రీ ప్రశాంత్ మణి, కంట్రీ హెడ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, మోటరోలా మొబిలిటీ మాట్లాడుతూ ‘‘దాదాపు 100 సంవత్సరాల వేగవంతమైన ఆవిష్కరణల ప్రయాణంతో, మోటరోలా ఎన్నో

మొట్టమొదటి ఆవిష్కరణలను చేయడంతో పాటుగా ఆవిష్కరణలు కీలకమైన చోట ఎల్లప్పుడూ నమ్మకంగా వాటిని అందిస్తూనే ఉంది. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ, మా శ్రేణి స్మార్ట్ హోమ్ అప్లయెన్సెస్‌ను భారతదేశంలో ఫ్లిప్‌కార్ట్‌తో కలిసి ఆవిష్కరిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాం. ఈ వాస్తవ స్మార్ట్ మరియు విప్లవాత్మకమైన శ్రేణి రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు మరియు ఎయిర్ కండీషనర్లుతో మేము విస్తృతశ్రేణిలో రూపాంతర అనుభవాలను భారతీయ వినియోగదారులకు అందించనున్నాం. ఫ్లిప్‌కార్ట్‌తో మా వృద్ధి చెందుతున్న భాగస్వామ్యానికి ప్రతీకగా ఇది నిలువడంతో పాటుగా మా ప్రస్తుత స్మార్ట్‌ఫోన్స్, స్మార్ట్‌టీవీలు మరియు హోమ్ ఆడియో పోర్ట్‌ఫోలియోలను స్మార్టర్ జీవనాన్ని పునర్నిర్వచించే సమగ్రమైన హోమ్ అప్లయెన్సెస్ సూట్‌గా మార్చనుంది'' అని అన్నారు.

దేవ్ అయ్యర్, వైస్ ప్రెసిడెంట్ –ప్రైవేట్ బ్రాండ్స్, ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ ''ఓ కంపెనీగా, దేశీయంగా వృద్ధి చెందిన వేదికగా నిలువడం పట్ల మేము గర్వంగా ఉన్నాము. భారతీయ వినియోగదారుల పల్స్‌ను పూర్తిగా అర్థం చేసుకోవడంతో పాటుగా ప్రస్తుత మరియు అభివృద్ధి చెందుతున్న డిమాండ్ ధోరణులకు అనుగుణంగా ఉత్పత్తులను తీసుకువస్తుంటాం. స్మార్టర్ జీవనశైలి కోసం వినియోగదారులు అధికంగా కోరుకుంటున్నారు. మోటరోలా నుంచి రాబోతున్న శ్రేణి టాప్ ఆఫ్ లైన్ స్మార్ట్ గృహోపకరణాలతో వారు తమ జీవన ప్రాంగణాలను సమూలంగా మార్చుకోగలరు. మా వ్యూహాత్మక భాగస్వామ్యాలు అత్యుత్తమ మరియు అత్యాధునిక ఉత్పత్తులను మా వినియోగదారులకు అందించడం కోసం నిర్మితమయ్యాయి మరియు భారతీయులందరూ అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే పండుగ సీజన్ రాబోతున్న వేళ వారి ఆఫరింగ్స్‌ను మరింత వేగవంతం చేసేందుకు మోటరోలాతో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాం'' అని అన్నారు.

స్మార్ట్ హోమ్ అప్లయెన్సెస్ విభాగంలో ప్రవేశించడం మాత్రమే కాకుండా, మోటరోలా ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం చేసుకుని మోటరోలా యొక్క స్మార్ట్ టీవీ శ్రేణిని విస్తరించబోతుంది మరియు ఇటీవలనే తమ ప్లాట్‌ఫామ్‌పై విడుదల చేసిన హోమ్ ఆడియో శ్రేణిని సైతం రాబోతున్న పండుగ సీజన్ కోసం విస్తరించనుంది.

అతి సులభంగా నిర్వహించడంతో పాటుగా వ్యక్తిగతీకరణతో ఈ తరహా స్మార్ట్ హోమ్ గృహోపకరణాలు వినియోగదారుల స్మార్ట్‌ఫోన్లు/రిమోట్ కంట్రోల్స్ పై ఒక్క బటన్ క్లిక్ చేయడం ద్వారా మొత్తం ఇంటిని సమూలంగా మార్చడంతో పాటుగా మొత్తం గృహోపకరణాలను జీవితానికనుగుణంగా మార్చగలవు. పరిశ్రమ నివేదికల ప్రకారం, భారతీయ స్మార్ట్ హోమ్ మార్కెట్ 2022 సంవత్సరంనాటికి 6 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని అంచనా మరియు అంతర్జాతీయంగా ఈ సంఖ్య 53.45 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని అంచనా. ఇది అంతర్జాతీయంగా స్మార్ట్ ఉపకరణాల కోసం అపారమైన వృద్ధి అవకాశాలను సూచిస్తుంది.

*ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ గురించి :*

భారతదేశంలో అగ్రశ్రేణి డిజిటల్ కామర్స్ సంస్థలలో ఒకటి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్. దీని గ్రూప్ కంపెనీలలో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, ఫోన్‌పే భాగంగా ఉన్నాయి. 2007లో ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్, కోట్లాది మంది వినియోగదారులు, అమ్మకందారులు, చిరు వ్యాపారులను భారతదేశపు ఈ–కామర్స్ విప్లవంలో భాగంగా చేసింది. నమోదిత

వినియోగదారుల సంఖ్య 200 మిలియన్లు మరియు 80కు పైగా విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలో ఈ-కామర్స్‌ను ప్రజాస్వామ్యీకరించడంలో మా ప్రయత్నాలలో, ప్రాప్యత మరియు స్థోమతను చేరువ చేయడం, వినియోగదారులకు ఆహ్లాదం కలిగించడం, ఈ పర్యావరణ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం మరియు నవీనతరపు వ్యవస్థాపకులకు మరియు ఎంఎస్ఎంఈలకు సాధికారిత కల్పించడం వంటివి పరిశ్రమలో ఎన్నో నూతన ఆవిష్కరణలు చేయడానికి మాకు స్ఫూర్తి కలిగింది. ఇటీవలనే మా నూతన డిజిటల్ మార్కెట్‌ప్లేస్, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ప్రారంభించడమన్నది భారతదేశంలో కిరాణాలు మరియు ఎంఎస్ఎంఈలు వృద్ధి చెందే వేగాన్ని పెంచడం పట్ల మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్లు వంటి వినియోగదారులకు అనుకూలమైన సేవల ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి లక్షలాది మంది భారతీయులకు ఫ్లిప్‌కార్ట్ తీసుకువచ్చింది. ఆన్‌లైన్ ఫ్యాషన్ మార్కెట్‌లో సుప్రసిద్ధ స్థానంలో ఉన్న మింత్రా మరియు భారతదేశపు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ ఫోన్‌పేతో పాటుగా ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌తో కలిసి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ఇప్పుడు సాంకేతికతతో భారతదేశంలో వాణిజ్యంను మార్చడానికి ప్రయత్నిస్తుంది.

*మోటరోలా స్ట్రాటజిక్ బ్రాండ్ పార్టనర్‌షిప్స్ గురించి*

దాదాపు 90 సంవత్సరాలుగా మోటరోలా బ్రాండ్, ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత నాణ్యత, సృజనాత్మకత మరియు నమ్మకమైన బ్రాండ్ల పరంగా ఖ్యాతి గడించింది. మోటారోలా యొక్క వ్యూహాత్మక బ్రాండ్ భాగస్వామ్య కార్యక్రమం ఈ ప్రతిష్టాత్మక శక్తిపై ఆధారపడటంతో పాటుగా వినియోగదారుల జీవితాలను సమృద్ధి చేసే శక్తివంతమైన కంపెనీలతో భాగస్వామ్యం చేసుకుని వినూత్నమైన, అత్యున్నత నాణ్యత కలిగిన ఉత్పత్తులను ఆవిష్కరిస్తుంది. వ్యూహాత్మక బ్రాండ్ పార్టనర్స్ మోటరోలా ఇంజినీర్లతో సన్నిహితంగా కలిసి పనిచేయడంతో పాటుగా తమ ఉత్పత్తులు అభివృద్ధి మరియు తయారు చేస్తుంటారు. తద్వారా తమ ఉత్పత్తులు మోటరోలా నుంచి వినియోగదారులు ఆశించే ఖచ్చితమైన భద్రత, నాణ్యత మరియు విశ్వసనీయ ప్రమాణాలను అందుకుంటాయనే భరోసా అందిస్తాయి. మోటరోలా వ్యూహాత్మక బ్రాండ్ భాగస్వామ్యాలను గురించి మరింతగా అభ్యసించేందుకు @ShopMotorola అనుసరించండి.

మోటరోలా, ఆకర్షణీయమైన మోటరోలా లోగో మరియు అత్యంత ఆకర్షణీయమైన ఎం లోగో లు మోటరోలా ట్రేడ్‌మార్క్ హోల్డింగ్స్, ఎల్ఎల్‌సీకు ట్రేడ్‌మార్క్స్ లేదా రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్స్. లైసెన్స్ పొందిన పిమ్మట వీటిని వినియోగించవచ్చు.

For more details contact: media@flipkart.com